# వలపుపిలుపు

**కె. విజయలక్ష్మి**

**A**

**అడల్ట్స్ ఓన్లీ కథ!**

అతను చెబుతున్నాడు .

అతను చెప్పింది ఒకసా ? వింటే చాలు హృద యానికి హత్తుకుపోయేట్...

ఎప్పటికీ మర్చిపోలేనంత గా )గా చెప్పటం అతనికి మాత్రమే...

కేవలం అతనికి మాత్రమే ?లిసిన గొప్ప టెక్నిక్ ఏమోననిపిస్తుంది.

ముఖ్యంగా పొయిట్రీ క్లాస్ జరుగుతు టే...

పిన్‌డ్రాప్ సైలెన్స్...

ఏ క్లాస్ ఎగ్గొట్టినా అతని క్లాస్‌కి అటెం ఫుతారు.

అతను గొప్ప భావుకుడు.

అందుకేనేమో! అందులోని భావ మ ఘర్యాన్ని తాను ఆస్వాదించి..వినేవారికి రసానుభూతి కలి ా చెప్పటం అతని స్టయిల్.

ఆ పొయిట్రీలోని భావాన్ని...ఎక్స్‌ప్లె న్ చేసే పద్ధతికి విద్యార్థులు మంత్ర ముగ్ధుల్లా విం న్నారు. వారిని మెస్మరైజ్ చేశాడా? అన్న అనుమ ం కలు గుతుంది చూసినవారికి.

నాయకి ఆలోచనలు..ఊహలు ?రుగా వున్నాయి. రెప్ప వాల్చటం మరిచిన దాని ా రవి తేజ మొహాన్ని చూస్తోంది. చూసేవారి ఆమె శ్రద్ధగా పాఠం వింటున్నట్టుంటుంది.

పొత్తయిన నల్లని జుత్తు. షేవ్ చేసిన ప్రిటి చెంపలు. కొంచెం లావుగా వున్న పెదవి ుద అందంగా వున్న మీసం...దానిపైన అం ున కొసదేరిన నాసికని..దేన్నీ వదలకుండా తదేకంగా, తన్మయత్వంగా చూస్తోంది.



వెడల్పాటి భుజాలు... మాంచి పొడ్డు పొడుగుతో... మాటల్లో, నవ్వులో, రంగులో, రూపంలో, హుందాతనంలో, నడకలో-అణువణువులోను అందమైన అద్భుతమైన ఎట్రా క్షన్...మేల్ ఎట్రాక్షన్.

ఆనందంగా చూస్తోంది.

పరవశంగా చూస్తోంది.

అంద మైన అతని ఎట్రాక్టివ్ ఫిగర్‌ని గుండెల నిండా ని ఫుకొని...చారడేసి కళ్ళల్లో అంతు లేని ారాధనని నింపుకొని చూస్తోంది. ప్రేమగా చూస్తోంది..ఎడ్మయిరింగ్‌గా చ స్తోంది.

''ఏయ్! నాయకీ...నాయకీ క్లాసయిపోయిందే. సార్ కూడా వెళ్ళిపోయారు.''

''....''

''అంతగా ఇన్‌వాల్వ్ అయ్యావేంటే! అవును మరి ఎంత బాగా వర్ణించాడా రైటర్. ఇహ..ఆ అందమైన పొయిట్రీని రవి సార్ నోటి వెంట వింటూంటే ఓహ్...ఆ అనుభూతే వేరు.''

''....''

''ఏవిటే? పులకవూ..పలకవూ..అంతలా అందులో కూరుకుపోయావు? కొంపదీసి మనసులో ఓ అందమైన కవిత రూపుదిద్దుకోవట్లేదు కదా?'' భుజం మీద చెయ్యేసి కుదిపింది.

ఫులిక్కిపడి చుట్టూ చూసింది నాయకి క్లాస్‌రూంలో తామిద్దరు తప్ప ఎవరూ లేరు. లలిత మాటలు ఒక్కటి కూడా ఆమెకి విన్పించలేదు.

నాయకి వేపు అయోమయంగా చూసి ''సర్లే...పద పద అంతా వెళ్ళి ఐదు నిముషాలైంది'' నాయకి చెయ్యి పట్టి లాక్కెళ్ళింది లలిత.

నాయకి మనసు అల్లకల్లోలంగా వుంది.

రవి ఆ కాలేజీకి వచ్చి మూడు నెలలు దాటుతోంది.

మొదటి క్లాస్‌లోనే నాయకి మనసు వశం తప్పింది.

రోజు రోజుకి అతనంటే ఆరాధన పెరుగుతోంది. చదువుమీద ఇంట్రెస్టు తగ్గి..అందానికి మెరుగులు దిద్దటంలో శ్రద్ధ ఎక్కువ చూపుతోంది.

తన హృదయంలో పెల్లుబుకుతున్న ప్రేమ భావాల్నీ, చిలిపి తలపుల్నీ తొలి చూపులోనే మనసు పారేసుకున్నవైనాన్ని, తన ఆరాధనన్నీ..నిరీక్షణనీ..కలలో అతన్తో పంచుకుంటున్న అనుభవాలనీ. మదిలో నిండిన అనుభూతుల్ని..ఎంత

ప్రగాఢంగా అతని సాన్నిహిత్యాన్ని కోరుకుంటుందో... ఆ ప్రాణంలేని కాయితంలో తన మనోభావాల్ని, తన హృదయాన్ని ఆవిష్కరించింది.

ఇరవై నిమిషాలుగా అక్కడ వెయిట్ చేస్తోంది నాయకి.

'స్టాఫ్ రూం నుండి క్లాస్ రూములకి వెళ్ళే టర్నింగ్‌లో వున్న పొన్న చెట్టు నీడలో.

క్షణ క్షణానికి ఆమె గుండెల మీద బరువు అధికమవుతున్న ఫీలింగ్‌తో ఉక్కిరిబిక్కిరవుతోంది.

దూరంగా అడుగుల చప్పుడు విన్పించి తలెత్తి చూసింది.

హుందాగా నడిచి వస్తున్న అతను.

''రవి వస్తున్నారు'' అనుకోగానే ఆమెలో టెన్షన్.. కంగారు.. భయం.. అదో రకమైన ఫీలింగ్‌తో ఆమె లేలేత శరీరం సన్నగా కంపిస్తోంది. మొహమంతా స్వేదంగా నిండిపోయింది.

రవితేజని సార్ అనటం నాయకికి బొత్తిగా ఇష్టం వుండదు. తనలో తను రవీ అని ఉచ్ఛరిస్తే ఆమె మనసెంతో ఆహ్లాదంగా, అనిర్వచనీయమైన ఆనందంతో హాయిగా ఊయలూగుతుంది.

ప్రస్తుత పరిస్థితి అందుకు భిన్నంగా వుంది.

అతను ఆమెకి చేరువగా వచ్చాడు. అతని శరీరం నుండి వచ్చిన ఆహ్లాదకరమైన పరిమళం కొన్ని క్షణాల పాటు ఆమెని చుట్టుకొని పరవశురాల్ని చేసింది.

నాయకి తెప్పరిల్లి చూసేసరికి... ఆమెని దాటి ముందుకి సాగాడు.. తన వునికిని గుర్తించనందుకు రవ్వంత బాధ కలిగినా.. 'ఆ..నేను తన కోసం వెయిట్ చేస్తున్నానని రవి కలకన్నాడా ఏవిటి' అని సరిపెట్టుకొంది.

చుట్టూ ఓసారి పరికించి చూసి.. తడబడే అడుగులతో.. అతని అడుగుల్లో అడుగులు వేస్తూ చేరుకొంది.

''స..ర్''

అలా పిలవటం ఇష్టం లేక..చాలా బలహీనమైన స్వరంతో పిలిచింది.

అతనక్కడే నిలబడిపోయాడు.

ఎదురుగా ఆమె నిలబడింది.

''ఏవిటి నాయకీ?'' అతని కళ్ళు ప్రశ్నిస్తున్నట్టున్నాయి.

ఎదుటివారిని మంత్రం వేస్తున్నట్టుండే ఆ కళ్ళల్లోకి సూటిగా చూస్తే... సందిట్లోకి చేరిపోతానేమోననే భయంతో కళ్ళు వాల్చుకొని బిగుసుకుపోయినట్టు నిలబడిపోయింది.

సందేహంగా నిలబడిపోయిన ఆమెని చూస్తూ...

''ఎనీ డౌట్'' పెదాల మీద చిరునవ్వు విరిసింది.

ఆ మాటకి వోరగా తలెత్తి చూసిన నాయకి చూపు అక్కడే ఆగిపోయింది. ఆ చిరునవ్వుని చూస్తూ..

అదే నవ్వు!

నాయకి గుండెల్లో గుబులు పుట్టించిన నవ్వు.

ఆమెలో ప్రేమాంకురాన్ని పుట్టించిన నవ్వు.. కలత నిద్రకి... కలలకి కారణమైన నవ్వు... ఆ సమ్మోహనమైన నవ్వే ఆ క్షణాన అతని ఎదురుగా నిలబెట్టింది.

నో.. రవీ అనబోయి తమాయించుకుంది.

''నో..స..ర్..ఆహ్..ఎస్..సర్..ఆహ నో..సర్'' ఆమెలో తడబాటు స్పష్టంగా కన్పిస్తోంది.

ఆమె తడబాటుకి కారణం తెలీక ఆమెనోసారి పరిశీలనగా చూశాడు. ఆమె మొహానికి పట్టిన చిరుచెమటని కర్చీఫ్‌తో సున్నితంగా అద్దుకుంది.

''నాయకీ! మీ హెల్త్ బావుండలేదా?'' ఆమె ప్రవర్తన చూసి ఆదుర్దాగా అడిగాడు.

''సార్ మీరు ఒంటరిగా వున్నప్పుడు దీన్ని వోపెన్ చెయ్యండి'' పుస్తకంలోంచి తీసిన పింక్ కలర్ కవరు అతని చేతిలో వుంచింది.

తన హృదయాన్నే అతని దోసిట్లో వుంచినంత పదిలంగా... అపురూపంగా వుంచింది.

'ప్లీజ్! దయచేసి దీని బాధని అర్థం చేసుకోండి. కోరి దరి చేరిందని అలుసుగా చూసి హర్ట్ చేయకండి' అర్థింపుగా చూశాయా కళ్ళు.

పరుగులాంటి నడకతో వెళ్ళిపోయింది.

తన చేతిలోని కవర్ని కొన్ని క్షణాలు నిశితంగా చూశాడు.

ఆమె తడబాటు..చూపులు అతన్ని అయోమయంలో పడేసాయి.

అంతా కన్ఫ్యూజింగ్ అన్పించి.. ఓసారి భుజాలు ష్రగ్ చేసి కవర్ని పాకెట్‌లో వేసుకున్నాడు.

నాయకి పేరుకు తగ్గట్టు ప్రబంధ నాయకిలా వుంటుంది. బక్కచిక్కిన నడుము..బలిష్టమైన శరీర సౌష్టవంతో అందంగా వుంటుంది. ఆమె అందానికి తండ్రి ఐశ్వర్యం మెరుగులు దిద్ది అందానికి ప్రతీకలా మెరిసి



## కొలెస్ట్రాల్ తగ్గినా ప్రమాదమే!

శరీరంలో వుండాల్సిన కొలెస్ట్రాల్ శాతం కన్నా తక్కువైతే శారీరకంగా సన్నబడడమే కాదు, మానసిక అనారోగ్యానికి గురయ్యే ప్రమాదముంది. శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయి తగ్గినప్పుడు తీవ్రమైన డిప్రెషన్‌కు లోనవుతారని వైద్యులు ఇంతవరకూ హెచ్చరిస్తూ వస్తున్నారు. అయితే కేవలం డిప్రెషన్‌కు గురవడమే కాకుండా కొలెస్ట్రాల్ లెవెల్ తగ్గిన వారిలో ఆత్మహత్య చేసుకోవాలనే ఆలోచనలు ఎక్కువగా కలుగుతాయట. ఈ విషయాన్ని నిర్ధారిస్తూ 'బ్రిటిష్ మెడికల్ జర్నల్' అనే పత్రిక రెండు రకాల పరిశోధనల వివరాలను తెలిపింది.

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ అండ్ మెడికల్ రీసెర్చ్ వారు పారిస్‌లో నిర్వహించిన ఒక అధ్యయనంలో దాదాపు 200మందిపై పరిశోధన నిర్వహించారు. వీరంతా కొలెస్ట్రాల్‌ను తక్కువగా కలిగినవారే. [illegible] సంవత్సరాల పరిశోధన అనంతరం వీరిని గమనిస్తే వీరిలో దాదాపు 35 మంది వారంతట వారే ఆత్మహత్యలు చేసుకుని చనిపోయారట. మిగతా వారు కూడా మానసికంగా కృంగిపోతూ జీవితం మీద విరక్తితో జీవనం సాగిస్తున్నారట. మామూలు వారిలో కన్నా వీరిలో మూడు రెట్లు ఎక్కువగా ఆత్మహత్యకు పాల్పడే అవకాశాలున్నాయట.

ఇంకో పరిశోధన ఫలితాన్ని ఆస్ట్రియాలోని యూనివర్సిటీ ఆఫ్ వియన్నా వారు వెలువరించారు. వీరు 20మంది గర్భిణీ స్త్రీలపై తమ ప్రయోగాన్ని నిర్వహించారు. వీరంతా ప్రసవం అయిన తరువాత కొన్ని రోజుల వరకూ ఏదో తెలియని బాధతో, జీవితంపై విరక్తితో గడిపారట. దీనికి కారణం ప్రసవానంతరం స్త్రీలలో ఒక్కసారిగా కొలెస్ట్రాల్ లెవెల్ పడిపోవడమేనని, అందుకే వారలా ప్రవర్తించారని కనుగొన్నారు. కాబట్టి కొలెస్ట్రాల్ ఎక్కువ కాకూడదనే ప్రయత్నంలో దాని శాతం తగ్గిపోకుండా చూసుకోవడం మంచిదని మరిచిపోకూడదు.

- లలితశ్రీ

పోతుంది.

డి(గ్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్న నాయ. వదువులో చురుకైంది.

ఆ కాలేజీ కుర్రాళ్ళ కలల రాణి. ఆమె తం పవర్ తెలిసిన ఏ కుర్రాడు ఆమె కేసి కన్నెత్తి చూసే ధైర్యం చేయడు.

రవితేజ ఆ కాలేజీకి వచ్చిన తర్వాత నాం కిలో ప్రేమ తలపులు ముప్పిరికొనగా.. పెళ్ళి ఆలోచనలు కందిరీగల్లా ము రుకున్నాయి. గుండెల్లో అతని రూపాన్ని నింపుకొని ప్రతిక్షణం అతని తల ల్లో జీవిస్తూ, రవి వలపుపిలుపు కోసం అభిసారికలా ఎదురు చూస్తోంది. ఆ నేపథ్యంలో చదువులో వెనుకబడింది.

★★★

మెత్తని తివాచీలా వున్న వొత్తయిన ప కమీద ఎదురెదురుగా కూర్చున్నారు. పిల్లల ఆటపాటలతోను, కేరింత కోను.. పెద్దవాళ్ళ కబుర్లతోను పార్కంతా కోలాహలంగా వుంది.

రవీ-నాయకీల మధ్య మౌనం రాజ్యమే కోంది. అతను ఆమెకేసి చూస్తున్నాడు. మస్టర్డ్ కలర్ చుడీదార్‌లో నాయకి ఆ దం ద్విగుణీకృతమైంది.

ఆమె ముంగురులతో చిరుగాలి సయ్యా ాడుతోంది. ఆమె కనురెప్పలు సిగ్గు భారంతో క్రిందికి వాలి వున్నాయి. ఏ గా పెరిగిన పచ్చగడ్డిని తామర తూడు లాంటి తన చేత్తో అదే పనిగా పీకుతో ) నాయకి మనసు ఎంత అస్థిమితంగా వుందో అన్పించినా అంతకన్నా ఆ సు మారి చేయి ఎంత కందిపోతుందోననిపించింది.

ఈ ముగ్ధమనోహరియేనా తనకి లవ్‌లెట రాసి పార్క్‌కి రమ్మని ఆహ్వానించింది అని ఆశ్చర్యపడి అంతలోనే నవ్వుకున్నా ు.

''నాయకీ! పార్క్‌కి పిలిచి అలా గడ్డం పీకుతున్నావు నన్ను కూడా సాయం చెయ్యటానికి పిలిచావా?'' తనూ ్తీ పీకటానికి ఉద్యుక్తుడవుతూ కొంటెగా అడిగాడు.

ఆ పని ఆపి అతని వేపు చూసి పక్కున న ంది.

''హమ్మయ్యా అమ్మాయిగారి మౌనవ్రఁ ఇప్పటికి పూర్తి అయ్యింది'' తనూ నవ్వాడు.

''రవీ నేనంటే నీకు ఇష్టమే కదూ'' అపన ్కంగా అడిగింది.

''ఇష్టం కాదు...ఇంత అని చెప్పలేనంత ఇ ం. తొలిచూపులోనే నీ అందం నన్నాకర్షించింది. నా దానిగా చేసుకొమ్మని తొ వర చేసింది. కానీ నా ప్రొఫెషన్ అందుకు అడ్డుగా నిలబడింది. అయితే నువ్వు ాన్ని క్లియర్ చేశావు.''

ఆమెని సున్నితంగా హృదయానికి హ కుంటూ-''నాయకీ! ఐ లవ్ యూ...ఐ లవ్ యూ వెరీ మచ్'' అన్నాడు.

పది మాటలకన్నా చిన్న స్పర్శ చాలు. మ అంతరంగాన్ని విశదీకరించటానికి. ఎన్నో వాక్యాలకి అర్థాన్ని ఆ స్పర్శ తె ుజెప్పింది. ఆమె ఆనందానికి అంతే లేదు. తన వలపు పిలుపు అతని దరి చే ంది.

మాటలురాని దానిలా...మవునంగా అతని బలిష్టమైన బాహువుల్లో ఇమిడిపోయి తన్మయత్వంతో కళ్ళు మూసుకుంది.

క్లాస్‌రూంలో ఆడపిల్లల్ని చూడ్డమే మహాపాపం అన్నట్టు కళ్ళు వాల్చుకొని లెసన్ చెప్పే ఆ మాష్టారేనా తనతో ప్రేమ పాఠాలు చెబుతోంది? నాయకి గర్వంగా ఫీలైంది.

ప్రేమలో విజయం సాధించినందుకు ఆమె తొలకరి వయస్సు తుళ్ళి తుళ్ళి పడుతోంది. మితిమీరిన ఆనందంతో మనసు వలపు వీణలు మ్రోగిస్తోంటే.. ఆ గానానికి ఆమె తనూలత నిలువెల్లా కంపించిపోతోంది. ఆమె తన అదృష్టానికి మురిసిపోతూ అతని గాఢపరిష్వంగంలో సేదతీరుతుండగా భళ్ళున తెల్లారింది.

రవి క్లాస్ కోసం ఎంతో హుషారుగా ఎదురు చూసింది. తెల్లవారు జామున కన్న కల పదే పదే రివైండ్ చేసుకొని మురిసిపోయింది. అతని స్పర్శ గుర్తు రాగానే ఆమె శరీరం పువ్వులా విచ్చుకుంటోంది.

ఆమె ఎదురుచూపులకి నిరాశని మిగిల్చి అతను క్లాస్‌కి రాలేదు.

ఆమె మనసు వుసూరుమంది. ఎన్నో సందేహాలు.. అనుమానాలు ఆమెని కందిరీగల్లా ముసురుకున్నాయి.

''చూడండి నాయకీ..మీ పెద్దాళ్ళు కాలేజీకి పంపేది చదువు సంస్కారం నేర్చుకోటం కోసం. మెంటల్ మెచ్యూరిటీ లేకుండా ఆకతాయి తనంతో ప్రేమ లేఖలు వ్రాయటానికి కాదు.

క్లాసులో అందర్నీ ఎలా ట్రీట్ చేస్తానో మిమ్మల్నీ అంతే! మీకు నా మీద అటువంటి అభిప్రాయం ఎందుకు ఏర్పడిందో ఐ డోంట్ నో.. నేనెప్పుడూ మీకు 'ఆ' భావం కలిగించేలా హద్దు మీరి ప్రవర్తించలేదు. మీకు అంతగా చదువు మీద ఇంట్రస్టు లేకపోతే మీ పేరెంట్స్‌కి తెలియజేయండి. ఐ యామ్ వెరీ సారీ. నాకు ఈ ప్రేమల మీద ఇంట్రస్ట్ లేదు. నౌ యుకెన్ గో'' చరచరా వెళ్ళిపోయాడు.

నాయకిని ఒంటరిగా దొరకబుచ్చుకొని బ్రెయిన్ వాష్ చేశాడు రవితేజ.

నాయకి స్థాణువులా నిలబడిపోయింది. వుబికి వస్తున్న కన్నీటిని బయటికి రాకుండా కంట్రోల్ చేసుకుంది.

రవి ఇలా నెగటివ్‌గా మాట్లాడతాడనుకోలేదు. తన కలలు నిండిన కళ్ళల్లో కన్నీటిని నింపుతాడని ఏమాత్రం వూహించలేదు. ప్రేమని నింపుకొన్న తన హృదయానికి...నిర్ణయమనే కత్తితో గాయం చేస్తాడనుకోలేదు. రవీ.. రవీ.. నీవు లేకుండా.. నీ ప్రేమ లేకుండా.. నీ సాహచర్యం లేకుండా నేనెలా వుండగలను..

నాయకి మనసు మూగగా రోదిస్తోంది.

ఆ సమ్మర్ హాలిడేస్‌లో రవితేజ పెళ్ళయ్యింది. ఆ రోజు రాత్రి అసహనంగా ఎదురుచూస్తున్న రవిని చేరుకుంది కొత్త పెళ్ళి కూతురు. ఆమెని సీరియస్‌గా చూస్తూ ''అయితే అట్నుంచి నరుక్కొచ్చావన్న మాట'' అన్నాడు.

''తెలివైన వాళ్ళు ఖచ్చితంగా అదే చేస్తారు'' గర్వంగా కళ్ళెగరేసింది.

''అమ్మకిచ్చిన మాట కాదనలేక నీ మెళ్ళో మూడు ముళ్ళు వేశానుగానీ లేకపోతే మాష్టారికి లవ్ లెటర్స్ రాసే నీలాంటి రౌడీ పిల్లని చేసుకునే వాడినే కాదు'' వస్తున్న నవ్వుని పెదాల మధ్య బిగబట్టి కొంటెగా అన్నాడు.

''అబ్బో ఇంతోటి సుందరాంగుడు నాకు దొరకడని'' వ్వెవ్వెవ్వే వెక్కిరించింది.

''సైలెన్స్'' అరిచాడు రవితేజ.

''ఏవిటి? ఇక్కడ కూడా నేను నీకు పంతుల్ని అంటూ బెత్తం పట్టుకొని పాఠాలు మొదలెడతారా ఏంటి?'' బిక్కమొహం పెట్టి యాక్షన్ చేసింది నాయకి.

పక్కన నవ్వాయి మల్లెలు, జాజులు- గులాబీలు గుంభనంగా నవ్వితే... కనకాంబరాలు కనబడకుండా నవ్వాయి.

రవితేజలో వుక్రోషం ముంచుకొచ్చింది.

''చెబుతాను...నీకు ప్రేమ పాఠాలు చెబుతాను'' అంటూ నాయకిని సుడిగాలిలా చుట్టేసాడు.

★

